


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :168 | శనివారం 20 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 5 ఫోన్ : 9441877695

## త్వరలో హైదరాబాద్‌లో కొత్త ట్రాఫిక్ రూల్స్..

### డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ!



**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ నగరంలో త్వరలో కొత్త ట్రాఫిక్ రూల్స్ రాబోతున్నాయి.. దీనికి సంబంధించి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ లో ఒక వైపు వాహనాల వేగం పెరిగింది.. 24 నుంచి 26 కిలోమీటర్లు వాహనాలు హైదరాబాద్ రోడ్ల మీద పరుగులు పెడుతున్నాయని తెలిపారు. వాహనాల యావరేజ్ స్పీడ్ బాగా పెరిగింది, రోడ్లు మాత్రం అంతే ఉన్నాయని పేర్కొన్నారు. అయితే, హైదరాబాద్ లో 95 లక్షలు వాహనాలు ఉన్నాయి..

## బనకచర్లపై చర్చలకు సిద్ధం





- ఏపీతో వివాదాలకోసం కాదు, హక్కుల కోసమే పోరు
- బనకచర్ల ప్రాజెక్ట్‌పై చర్చలకు చంద్రబాబుని ఆహ్వానిస్తాం
- బీఆర్ఎస్ బనకచర్లపై పాత జల వివాదాలను రాజకీయం చేస్తోంది
- 2016లోనే బనకచర్ల ప్రాజెక్టుకు బీజం వేశారు - అప్పటి బీఆర్ఎస్ ఎందుకు నిశ్శబ్దం?
- కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్ధాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడు.. నేనేనా వీళ్ళని సృష్టించిందని ..!
- హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు.. కానీ నాలెడ్జ్ లేదు
- 2025 జూన్ 23న బనకచర్లపై ప్రత్యేక కేబినెట్ భేటీ
- తెలంగాణకు అన్యాయం జరిగిందా? నీటి విషయంలో హరీష్ రావే బాధ్యుడు
- బీఆర్ఎస్‌కు బనకచర్ల విషయంలో పాపాల్ని దాచడానికి నాటకాలు
- కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి: రేవంత్ రెడ్డి

**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య హాట్ టాపిక్‌గా మారిన బనకచర్ల ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. 2025, జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు.

ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు సీఎం రేవంత్. చర్చల ద్వారానే రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకరోజు కాకుంటే.. నాలుగు రోజులు అయినా కూర్చొని చర్చిద్దామన్నారు. విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల వారీగా డిస్కస్ చేద్దామన్నారు.పొరుగు రాష్ట్రాతలో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు.

## యోగాకు మతాన్ని ఆపాదించవద్దు: వెంకయ్యనాయుడు



**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):** యోగా డే సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ రాజకీయ ప్రముఖులతో పాటు భారీగా ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... ప్రపంచ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే మన లక్ష్యం అని చెప్పారు. యోగా అంతిమ లక్ష్యం మానవత్వం సాధించడం అని అన్నారు.

## హనుమకొండ కోర్టుకు బాంబు బెదిరింపు




## కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కుట్ర అదే..



- ఫోన్ ట్యాపింగ్ కేసు వెనక కాంగ్రెస్-బీఆర్ఎస్ కుట్ర
- కాంగ్రెస్-బీఆర్ఎస్ కలిసి బీజేపీని అడ్డుకోవాలనే కుట్రలో ఉన్నాయ్
- 420 హామీలు.. ఆరు గ్యారంటీలు.. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కి ప్రజలే తగిన బుద్ధి చెప్తారు
- బీజేపీ కొత్త రక్తంతో సిద్ధం.. ప్రభుత్వంపై పోరుకు శంకుస్థాపన: కిషన్ రెడ్డి

## కవిత మాటల వెనుక కేసీఆర్ ఉన్నాడు..

### వాళ్లది ఫ్యామిలీ డ్రామా



## పేదలకు ఇంగ్లీష్ దూరం చేసే కుట్ర

### : అమిత్ షాకు రాహుల్ కౌంటర్

- పేదలకు ఇంగ్లీష్ నేర్పవద్దన్నది బీజేపీ కుట్ర
- ఇంగ్లీష్ అభివృద్ధికి మార్గం
- ఇంగ్లీష్ పై బీజేపీ దుష్ప్రచారం: పేదల ఎదుగుదలకు అడ్డుగా అంటూ రాహుల్ ఆరోపణ
- ఆర్ఎస్ఎస్ నేతల పిల్లలు విదేశాలకు, పేదల పిల్లలకెందుకు ఆంగ్లం వద్దు?: రాహుల్ గాంధీ



## కాంగ్రెస్‌లో ముదిరిన అంతర్యుద్ధం

### కొండా వర్సెస్ ఎమ్మెల్యేల రాజకీయ యుద్ధం

- పార్టీ నేతలపై కొండా మురళి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం
- కొండా దంపతులపై ఎమ్మెల్యేల ఫైర్
- నాయిని ఇంట్లో వరంగల్ ఎమ్మెల్యేలు భేటీ
- పార్టీకి వ్యతిరేకంగా పనులు చేస్తే ఉపేక్షించం- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ హెచ్చరిక
- కొండా సురేఖ 'నల్లికుట్లోడు' వ్యాఖ్యలతో మరోసారి వివాదానికి నిప్పంటిన మాటలు



**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):** వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో కొండా వర్సెస్ ఎమ్మెల్యేల రాజకీయ యుద్ధం మొదలైంది. కొండా మురళీ వ్యాఖ్యలపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఆగ్రహ జ్వాలలతో రగిలిపోతున్నారు. ఈమేరకు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇంట్లో వీరంతా భేటీ అయ్యారు.

## పేదల కలల సాకారం వైపు ఇందిరమ్మ ప్రభుత్వం పయనం

- వెంగళరావు సాగర్ పునరుద్ధరణకు రూ.33 కోట్లు
- వెంగళరావు సాగర్ ప్రాజెక్టు గిరిజనులకు జీవనాధారం
- గత ప్రభుత్వ పాలకులు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణను విస్మరించారు
- రైతుల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది
- అశ్వరావుపేట నియోజకవర్గం పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



## కోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు

### : మహేష్ కుమార్ గౌడ్

ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దు.. మంత్రులకు టీపీసీసీ చీఫ్ చురకలు



## సీఎం కుర్చీలో రేవంత్‌ను చూడలేకపోతున్నారు



**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విషయం తక్కువ.. విషం ఎక్కువ అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కౌంటర్ ఇచ్చారు. హరీష్‌రావుకు కంటెంట్ తక్కువ.. ఆవేశం ఎక్కువ అంటూ సెటైర్లు వేశారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్ తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని ఎద్దేవా చేశారు.

కెరటం న్యూస్



# హనుమకొండ కోర్టుకు బాంబు బెదిరింపు

**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**హనుమకొండ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు కాల్ తీవ్ర కలకలం రేపింది. హనుమకొండ అదాలత్‌లోని జిల్లా కోర్టులో బాంబు పెట్టినట్లు శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి డయల్ 100కి ఫోన్ చేసి చెప్పాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు కోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా జల్లెడ పట్టారు. బాంబు కలకలంతో న్యాయవాదులు, లాయర్లు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తనిఖీల్లో భాగంగా కోర్టు ఆవరణలో భద్రపరిచిన ఆరు డిటోనేటర్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ డిటోనేటర్లను ఆత్మకూరుకు చెందిన ఓ కేసు విషయంలో గతంలో స్వాధీనం చేసుకున్నవిగా పోలీస్ వర్గాల సమాచారం.ఈ డిటోనేటర్లకు సంబంధించిన కేసు కూడా గతంలోనే కొట్టి వేసినట్లు పోలీసులు వర్గాల నుంచి సమాచారం. దీంతో తాజాగా బాంబు బెదిరింపు కాల్‌కు ఈ డిటోనేటర్లకు ఎలాంటి సంబంధం లేనట్లు తెలుస్తోంది. బాంబు బెదిరింపు నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకోని.. కాల్ చేసిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, తనిఖీల్లో భాగంగా మరే ఇతర బాంబు లేదని నిర్ధారణకు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు : మహేష్ కుమార్ గౌడ్

**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**రాష్ట్ర మంత్రులకు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఒకరి శాఖల గురించి మరో మంత్రి మాట్లాడటానికి వీల్లేదని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలపై మాట్లాడటం కరెక్ట్ కాదని ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సూచించాను.. పొంగులేటి కూడా దానిపై వివరణ ఇచ్చారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం కోసమే అలా మాట్లాడినట్లు తెలిపారు. హైకోర్టు పరిధిలో ఉన్న బీసీ రిజర్వేషన్ అంశంలో న్యాయస్థానం స్పష్టత వచ్చాకే తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఇక నుంచి ఎవరూ అలా మాట్లాడటానికి వీల్లేదు.. హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తప్పవని మంత్రులకు వార్నింగ్ ఇచ్చారు.

మరోవైపు.. కొండ మురళి వ్యాఖ్యలపైనా మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. ఈ విషయంలో ఇరువర్గాల గురించి ఫిర్యాదులు అందాయని చెప్పారు. అక్కడ నెలకొన్న పరిస్థితులకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్టును అందజేయాలని అబ్జర్వర్లకు సూచించామని చెప్పారు. ఆ రిపోర్టు అందగానే క్రమశిక్షణ చర్యలు తప్పకుండా ఉంటాయని పేర్కొన్నారు. పార్టీలో ఎవరి ఇష్టారీతిన వారు మాట్లాడవద్దని సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విషయంలో పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అజారుద్దీన్ తాను ఎమ్మెల్యే బరిలో ఉన్నట్లు ప్రకటించుకోవడాన్ని తప్పు పట్టలేదు. ఆయన గతంలో అక్కడి నుంచి పోటీ చేశారు కాబట్టి మళ్లీ పోటీకి ప్రయత్నిస్తున్నారు.. ఇందులో తప్పేం లేదని అన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కుట్ర అదే..

**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**ఫోన్ ట్యాపింగ్ కేసు అత్యంత భయంకరమైనదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జీలు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని ఫైర్ అయ్యారు. చివరికి రాష్ట్ర బీజేపీ కార్యాలయ సిబ్బంది, సోషల్ మీడియా టీమ్ మెంబర్స్ ఫోన్లను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే తమ ప్రభుత్వాన్ని ఎవ్వరూ నమ్మడం లేదంటూ స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని.. ఈ పరిస్థితులకు కాంగ్రెస్ , బీఆర్ఎస్ చేసిన పాపాలే కారణమని ధ్వజమెత్తారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి నాటకాలు ఆడుతున్నాయని.. ప్రజా సంక్షేమంలో దూసుకెళ్తున్న బీజేపీని అడ్డుకునేందుకు ఓ అవగాహనకు వచ్చాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. రెండు పార్టీల నిజ స్వరూపాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల ముందు పెట్టాలన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీయాలని పేర్కొన్నారు. జిల్లాలు, మండలాలతో పాటు గ్రామాల్లో కొత్త కమిటీలను ఏర్పాటు చేసుకున్నామని.. కొత్త రక్తంతో ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కావాలని కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలునిచ్చారు.

# సీఎం కుర్చీలో రేవంత్‌ను చూడలేకపోతున్నారు

కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్లు సంగతి పూర్తిగా అర్థమైంది. కేసీఆర్‌కి ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. హరీష్ వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారు..గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరు?, హరీష్ రావుకి కంటెంట్ తక్కువ.. ఆవేశం ఎక్కువ. సీఎం కుర్చీలో రేవంత్‌ను బీఆర్ఎస్ నేతలు చూడలేకపోతున్నారు.

నది జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ తెలుసుకోవాలి. నీళ్ళ అంశంపై తనకి తన మామకి తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారు. తెలంగాణ నీటిని ఏపీకి దారాదత్తం చేసిందే కేసీఆర్. హరీష్ ఇరిగేషన్ మినిష్టర్ గా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైంది. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి కమిట్మెంట్ అర్థం చేసుకోవచ్చు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. బేసిక్స్ కాదు మాకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు మాకు పట్టం కట్టారు' అని ఎంపీ చామల కిరణ్ స్పష్టం చేశారు.

# యోగాకు మతాన్ని ఆపాదించవద్దు: వెంకయ్యనాయుడు



**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**యోగా డే సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ రాజకీయ ప్రముఖులతో పాటు భారీగా ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... ప్రపంచ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే మన లక్ష్యం అని చెప్పారు. యోగా అంతిమ లక్ష్యం మానవత్వం సాధించడం అని అన్నారు. యోగాకు మతం లేదని, కొంతమంది దానికి మతం ఆపాదించాలని చూస్తున్నారని అన్నారు. యోగా అనేది మన జీవన విధానం అని చెప్పారు. మన పూర్వీకుల నుండి ఇది వచ్చిందని, మన పిల్లకు కూడా దీనిని అందించాలని సూచించారు. యోగా విషయంలో రాజకీయాలు కూడా చేయవద్దని కోరారు. ఆది యోగి పతంజలి మహర్షి సూత్రాలు సర్వకాలలకు ఆచరణీయం అని చెప్పారు. యోగా అంటే మనస్సు, వృత్తి, ప్రవృత్తులను నిగ్రహించడమే అని ఇది చాలా ముఖ్యమని తెలిపారు. మానసికంగా, శారీరకంగా అనవసరమైనవి వదిలిపెట్టాలని అన్నారు. మన దేశంపై విదేశాలు చేసిన దాడుల నుండి తేరుకుని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ అంటే ప్రపంచమంతా విస్తురుపోతుందని అన్నారు. ఉగ్రవాద స్థావరాలను పక్కవాళ్లకు ఎలాంటి హాని కలిగించకుండా పేల్చివేశారన్నారు. మనకు అలాంటి టెక్నాలజీ అందించిన శాస్త్రవేత్తలతో పాటూ పోరాడిన యోధులను గుర్తుంచుకోవాలన్నారు.

# పేదలకు ఇంగ్లీష్ దూరం చేసే కుట్ర : అమిత్ షాకు రాహుల్ కౌంటర్

**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**ఇంగ్లీష్ మాట్లాడేవారు త్వరలోనే సిగ్గు పడే రోజు వస్తుందని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. అమిత్ షా వ్యాఖ్యలపై శుక్రవారం ఎక్స్ వేదికగా రియాక్ట్ అవుతూ బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్?పై విమర్శలు గుప్పించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పేద పిల్లలకు ఆంగ్లాన్ని దూరం చేసే కుట్ర చేస్తున్నాయన్నారు. పేద పిల్లలు ఇంగ్లీష్? నేర్చుకోవడం.. ప్రశ్నలు అడగడం, ఉన్నత వర్గాలకు సమానంగా వాళ్లు మారడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలకు ఇష్టం లేదన్నారు.

అందుకే పేద పిల్లలు ఇంగ్లీష్ నేర్చుకోవాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కోరుకోవడం లేదని ఆరోపించారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం సిగ్గు చేటు కాదని.. అది మరింత శక్తి, ప్రోత్సహాన్ని ఇస్తోందన్నారు. ప్రస్తుత ప్రపంచంలో మాతృభాష లాగే ఇంగ్లీష్ నేర్చుకోవడం కూడా చాలా ముఖ్యం.. ఎందుకంటే అది ఉపాధిని కల్పిస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశంలోని ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయి.. మనం వాటిని గౌరవించాలి. కానీ అదే సమయంలో ప్రతి బిడ్డకు ఇంగ్లీష్ నేర్పించాలన్నారు. ప్రపంచంతో పోటీ పడాలంటే ఇంగ్లీష్ అవసరమని నొక్కి చెప్పారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీషులో మాట్లాడకండి హిందీలో మాట్లాడండని చెబుతారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతల పిల్లలు ప్రతి ఒక్కరూ చదువుల కోసం విదేశాలకు వెళ్తారు. మరీ ఇదేంటని రాహుల్ ప్రశ్నించారు. పేద పిల్లలు ఎదగకుండా చేయడం కోసమే ఇంగ్లీష్ నేర్చుకోవద్దని చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఇంగ్లీష్?తోనే అభివృద్ధి సాధ్యమని రాహుల్ గాంధీ నొక్కి చెప్పారు.

గురువారం మాజీ సివిల్ సర్వెంట్ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహెూత్రి రచించిన 'మెయిన్ బూంద్ స్వయం, ఖుద్ సాగర్ హూన్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడుతూ.. మన భాషలను గౌరవించుకోవాలి. ఈ దేశంలో ఇంగ్లీష్ మాట్లాడేవారు త్వరలో సిగ్గుపడతారు.ం అలాంటి సమాజం ఏర్పడే రోజు దగ్గర్లోనే ఉంది. దృఢ సంకల్పం ఉన్నవారు మాత్రమే సమాజంలో మార్పు తీసుకురాగలరు. మన దేశ భాషలు మన సంస్కృతికి రత్నాలు అని నేను నమ్ముతున్నాను. మన భాషలు లేకుండా మనం నిజమైన భారతీయులుగా ఉండలేమని అన్నారు.

# కవిత మాటల వెనుక కేసీఆర్ ఉన్నాడు..



**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి హరీష్ రావు పోలవరం– బనకచర్ల ప్రాజెక్ట్ పైన మాట్లాడుతున్నాడు అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. హరీష్ రావువి పిచ్చి కూతలు.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు ఆ నాడు ఒప్పుకున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసిఆర్ మాట్లాడాడా..? అని అడిగారు. ఇక, రోజా ఇంట్లో రొయ్యల పులుసు తిని నోటికొచ్చినట్లు మాట్లాడలేదా..? అని క్వశ్చన్ చేశారు. కేసీఆర్ ఆనాడు తెలంగాణ ముఖ్యమంత్రిగా మాట్లాడాడా లేక రాయలసీమ ముఖ్యమంత్రి అనుకున్నాడా..? అని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

ఇక, వైఎస్ జగన్ తో కేసీఆర్ ఎందుకు స్నేహం చేశాడు.. నాలుగు సార్లు ఎందుకు ప్రగతి భవన్ కు పిలిచాడు? అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. తెలంగాణ జల వనరులను తాకట్టు పెట్టి ఇప్పుడు నీతి వాక్యాలు చెబుతున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు పైన కేసీఆర్ ఎందుకు నోరు విప్పడం లేదు? అని అడిగారు. బేసిన్లు లేవు బేషజాలు లేవని కేసీఆర్ ఆనాడు ఇష్టానుసారంగా మాట్లాడలేదా?.. బనకచర్లకు అవకాశం ఇచ్చిందే కేసీఆర్.. ఆనాడు కళ్లు మూసుకొని కూర్చొన్నాడు అని మండిపడ్డారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం రెండుసార్లు జరిగితే కేసీఆర్ హాజరు కాలేదు.. ప్రాజెక్టుల పేరు మీద బ్యాగులు మోసుకుపోయింది బీఆర్ఎస్ నాయకులే అని ఆరోపించారు. చీప్ క్యారెక్టర్ ఉన్న చీఫ్ మినిస్టర్ కేసీఆర్.. తెలంగాణను దొంగల దొడ్డిగా కల్వకుంట్ల కుటుంబం మార్చిందని పేర్కొన్నారు. ఇక, కవిత మాటల వెనుక కేసీఆరే ఉన్నారు.. వాళ్లది ఫ్యామిలీ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవితకు ఎందుకు కేసీఆర్ షోకాజ్ నోటీసులు ఇవ్వలేదు? అని అద్దంకి దయాకర్ ప్రశ్నించారు.

# కాంగ్రెస్‌లో ముదిరిన అంతర్యుద్ధం



**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**కొండా మురళీధర్‌రావు, సురేఖలు తరుచూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఎమ్మెల్యేల గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని, ఈ విషయంపై సీరియస్‌గా స్పందించకపోతే ప్రజల్లోకి, కాంగ్రెస్ క్యాడర్‌లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని చర్చించుకున్నట్లు తెలిసింది. కొండా దంపతులపై పార్టీ కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని డిమాండ్ చేయాలని తీర్మానించుకున్నారు. ఈ విషయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేస్‌కుమార్ గౌడ్‌కు, సీఎం, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు లిఖిత పూర్వక వినతిపత్రం అందజేయడంతో పాటు ఏఐసీసీ నేతల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.

కొండా దంపతులపై పార్టీపరమైన వేటువేయాలని ఎమ్మెల్యేలు పట్టుబడుతున్నట్లుగా సమాచారం. శుక్రవారం మధ్యాహ్నం ఎమ్మెల్యేల భేటీ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ భేటీలో పాల్గొన్న ఎమ్మెల్యేలకు స్వయంగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. మీడియా ఎదుట తొందరపాటుగా ఏం మాట్లాడవద్దని సూచించినట్లు తెలుస్తోంది. పార్టీ అన్ని గమనిస్తూనే ఉంది. అధిష్ఠానం చర్యలకు అందరూ తలొగ్గాల్సి ఉంటుందని చెప్పినట్లుగా విశ్వసనీయంగా తెలిసింది.

ఇదిలా ఉండగా కొండా దంపతులు పార్టీలో ఉంటే తాము ఉండలేం అంటూ తేల్చిచెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే ఇదే అంశంపై హైదరాబాద్లో స్పందించిన పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్.. ఎవరైనా పార్టీ లైన్‌లోన పనిచేయాలని, పార్టీకి విరుద్ధంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవంటూ కూడా కొండా మురళీ వ్యాఖ్యలను ఉద్దేశించి ఆయన ప్రకటన చేయడం ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కొండా మురళీ వ్యాఖ్యలు, ఎమ్మెల్యేల ప్రతి స్పందననేపథ్యంలో పీసీసీ ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

ఇప్పుడు పార్టీలో..అధిష్ఠానం వద్ద ఎవరి బలమెంత..! ఎవరు ఎక్కువ.. ఎవరికి ఎక్కువ...ఎవరు తక్కువ..ఎందుకు తక్కువా..? అన్న లెక్కలు తేల్చుకునేందుకు ఎమ్మెల్యేలు సిద్ధమవుతుండటం గమనార్హం. పార్టీకి కొండా దంపతులు కావాలో.. అంకితాభావంతో పార్టీ కోసం కష్టపడుతున్న తాము కావాలో.. తేల్చుకోవాలంటూ నలుగురు ఎమ్మెల్యేలు అధిష్ఠానానికి సూటిగా స్పష్టంగా తమ వైఖరిని వెల్లడించినట్లుగా తెలుస్తోంది. కొండా దంపుతులతో ఎమ్మెల్యేలకు పెరిగిన గ్యాప్‌ను తగ్గించేందుకు అధిష్ఠానం ఎంత వరకు కృషి చేస్తుంది..? ఎవరి వైపు నిలుస్తుంది..? ఎమ్మెల్యేలను బుజ్జగిస్తూ..కొండా దంపతులకు అండగా నిలుస్తుందా..? ఎమ్మెల్యేల అలకలను.. ఆవేశానికి మద్దతు పలుకుతూ.. కొండా దంపతులపై చర్యలకు దిగుతుందా అన్నది ప్రస్తుతానికి పొలిటికల్ సస్పెన్స్ అనే చెప్పాలి.

ఇదిలా ఉండగా మహేష్‌కుమార్ గౌడ్ హెచ్చరికల తర్వాత కూడా ఓ మీడియా సంస్థతో సురేఖ మాట్లాడుతూ.. కడియం నల్లికుట్లోడు.. నా మంత్రి పదవి పోతుందని ప్రచారం చేస్తున్నాడు.. నాకు అదృష్టం ఉంది కాబట్టే నాకు మంత్రి పదవి వచ్చింది..ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయనకు వచ్చింది.. నాకు మంత్రి పదవి వచ్చినందుకు కడియం తట్టుకోలేకపోతున్నడు..అంటూ ఆరోపణలతో కూడిన విమర్శలను కంటిన్యూ చేయడం చూస్తుంటే మాత్రం కాంగ్రెస్‌లో రేకెత్తిన వర్గపోరు మాత్రం ఇప్పట్లో సమసిపోయేలా లేదని స్పష్టమవుతోంది.

# సన్న వడ్ల బోనస్ బోగస్..? 'సన్‌ఫ్లవర్' రైతు గోస పట్టదా? హరీశ్‌రావు

**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్ పై సన్నాయి నొక్కులేనా.. అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. యాసంగి లో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ.1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గమని శుక్రవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు ( సన్‌ఫ్లవర్) రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. సన్‌ఫ్లవర్ కొనుగోలు పూర్తయి 75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతోందని విమర్శించారు. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ఫ్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందని తెలిపారు. వెంటనే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్‌ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, ప్రతీచోట రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు.. పాలన కూడా అదే అబద్ధాలతో నడిపిస్తున్నారని తెలిపారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోందన్నారు. పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం, పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం, ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం, కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం చెందిందని పేర్కొన్నారు.

# త్వరలో హైదరాబాద్‌లో కొత్త ట్రాఫిక్ రూల్స్.. డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ!

వంద టౌన్ వెడ్డింగ్ ఏర్పాటు చేశాం.. తోపుడు బండ్లు, ఫుట్ పాత్ ల మీద కబ్జాలు తీసివేయడంతో వాహనాల స్పీడ్ పెరిగింది అని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

ఇక, హైదరాబాద్ నగరంలో ఆపరేషన్ రోప్ ను ఇంకా ముందుకు తీసుకుని పోతామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి తన కోసం ట్రాఫిక్ ను ఎక్కువ అపవద్దని చెప్పారు.. ఎదురు రూట్ లో ట్రాఫిక్ ను వదిలి పెట్టాలని ముఖ్యమంత్రి చెప్పారని పేర్కొన్నారు.. ఇక, 85 శాతం సిగ్నల్స్ ఆటో మోడ్ లో పని చేస్తుంది.. ట్రాఫిక్ ఉల్లంఘనల సంఖ్య పైనా కాకుండా క్వాలిటీ పైనా దృష్టి పెట్టాలని చెప్పాం.. అలాగే, డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ ని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.. ఎక్కడైతే ట్రాఫిక్ కు ఇబ్బంది ఉంటదో.. అక్కడ డ్రోన్లను ఉపయోగిస్తామని తేల్చి చెప్పారు.

# బనకచర్లపై చర్చలకు సిద్ధం : సీఎం రేవంత్

**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):** బనకచర్ల ప్రాజెక్టు గురించి కేంద్రాన్ని సంప్రదించే ముందు ఏపీ సర్కార్ తెలంగాణ అభిప్రాయాన్ని అడిగి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదన్నారు.


బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు.

2016–2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్ధాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు.

నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు.

కేబినెట్ ఆమోదంతోనే కాలేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్?కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

# విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని : మంత్రి సీతక్క



**న్యూస్ డెస్క్,20 జూన్ (కెరటం న్యూస్):**దేశంలో పేదలకు భూములు, ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వని బీజేపీ కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. రాష్ట్రంలో గిరిజనులను చెట్టుకు కట్టేసి కొట్టించిన చరిత్ర బీఆర్ఎస్ దని విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిందని పేర్కొన్నారు.

గురువారం రాహుల్ గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని ములుగులోని గట్టమ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంచర్ల వరకు 2 వేల మంది యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఓ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. మూడుసార్లు ప్రధానిగా అవకాశం వచ్చినా తృణప్రాయంగా వదిలేసి, పేదల కోసం పోరాడుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు.త్యాగాలు చేసిన నెహ్రూ, ఇందిరాగాంధీ, సోనియాగాంధీలపై బీజేపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుపేదలకు ఏకకాలంలో 5 లక్షల ఇండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు చేసిందేమీ లేదన్నారు. కాళేశ్వరం పేరిట చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేయించిన నీచ సంస్కృతి బీఆర్?ఎస్? పార్టీదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్?విజయానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్? కాంగ్రెస్? రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్? రెడ్డి, స్పోర్ట్స్?అథారిటీ చైర్మన్? శివసేనా రెడ్డి, కాంగ్రెస్? రాష్ట్ర మీడియా ఇన్?చార్జి సామ రామ్మోహన్? రెడ్డి, యూత్? కాంగ్రెస్? రాష్ట్ర కార్యదర్శి సూర్య, రాష్ట్ర ఇన్?చార్జి ఖలీద్?, జిల్లా అధ్యక్షుడు ఇస్సార్?ఖాన్?, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**ఖమ్మం,20 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఈనెల 22వ నుండి 24వ తేదీ వరకు హైదరాబాద్ లిటిల్ ఫ్లవర్స్ హై స్కూల్ లో జరిగే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జట్టును ప్రకటించింది ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ నుంచి ఎంపికైన వారి వివరాలు బాలురు 13 సంవత్సరాలు షేక్ సాహెల్ ఫజల్ ( సర్వజ్ఞ) బాలుర 15 సంవత్సరాలు గౌరిశెట్టి చార్విక్ స్థితప్రజ్ఞ (హార్వెస్టర్ స్కూల్ ) ( సర్వజ్ఞ)బాలుర 17 సంవత్సరాలు పరిటాల జ్వలిత్ ( నూరిడ్జ్ హై స్కూల్ )ఎండి అనస్ (శ్రీ చైతన్య స్కూల్) సాత్విక్, రాధాకృష్ణ ( పాల్వంచ) 19 సంవత్సరాల బాలురు పిట్టల మోహిత్ కృష్ణ ( హార్వెస్ట్ జూనియర్ కాలేజ్) 13 సంవత్సరాల బాలికల జట్టులో బొంతు సాయి( చైతన్య టెక్నో స్కూల్ ) శివాని 17 సంవత్సరాల బాలికల విభాగంలో అమృత (హార్వెస్ట్ జూనియర్ కాలేజ్ ) గద్దల సిరి (ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ) ఎంపికైన విద్యార్థులను జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ మరియు కార్యదర్శి సాంబమూర్తి ప్రకటించారు ఎంపిక కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు షేక్ మజ్హార్, పరిటాల చలపతి, గద్దల రామారావు రెడ్డి సాయి శివ, అజయ్ పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో వచ్చినటువంటి ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కోరారు.

# కలెక్టర్ అనుదీప్ కు డాక్టర్ మురళి, పీఆర్ఓ శ్రీనివాస్ శుభాకాంక్షలు



**ఖమ్మం కలెక్టరేట్,20 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ మురళి, పీఆర్ఓ దాసరి శ్రీనివాస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనుదీప్ ను కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. విధి నిర్వహణలో సవాళ్ళను ఎదురించి, మంచి పాలనను ప్రజలకు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ముందుండాలని కోరారు.

# కార్పోరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఖమ్మం టౌన్,20 జూన్ (కెరటం న్యూస్): జిల్లాలో ఉన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి,అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని మరియు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల (పిడిఎస్యు) అధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ డి ఇ ఓ సామినేని సత్యనారాయణ అధికారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి కి అనుగుణంగా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయింది అన్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు సరిపడా బుక్స్ యూనిఫార్మ్స్ అందించాలన్నారు. మరోవైపు జిల్లా లో ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధన లను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ– టెక్నో, ఐఐటి,ఒలింపియాడ్ లాంటి తదితర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని అన్నారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ అనుమతి లేకుండానే ఎలాంటి రక్షణ లేనటువంటి భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.పాఠశాలల్లో ఆట స్థలాలు లేకపోవడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం దెబ్బతింటుందని అన్నారు.వీటిపై ఎన్ని సార్లు విద్యాశాఖా అధికారులు గారికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు.వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి గారు స్పందించి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ విద్యాసంస్థల పై చర్యలు తీసుకొని యెడల పిడిఎస్యు అధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు నవీన్, నరేందర్, సంతోష్, బన్నీ నాగ తేజ, స్టాలిన్, సందీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలకు పూర్తయిన ఏర్పాట్లు

**● ఆర్టీసీలో మరో సమరశీల ఐక్యపోరాటానికి వేదిక కానున్న మహాసభలు ● అతిథులకు ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్న ఖమ్మం గుమ్మం ● ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ● ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి**



**ఖమ్మం టౌన్,20 జూన్ (కెరటం న్యూస్):** శనివారం నుంచి రెండు రోజులపాటు జూన్ 21,22 తేదీలలో (నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,ఎర్రా శ్రీకాంత్ ప్రాంగణం) ఖమ్మం లోని ఐఎంఐ హాల్లో జరగనున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర నాలుగవ మహాసభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, మహాసభలకు హాజరయ్యే అతిథులకు,ప్రతినిధులకు ఖమ్మం గుమ్మం సాదర స్వాగతం పలుకుతోందని ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనంలో రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన మహాసభల ఆహ్వానసంఘం సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ మహాసభల జయప్రదం కోసం కార్యకర్తలు,వాలంటీర్లు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. తోరణాలు,జెండాలు,ఫ్లెక్సీలు, బ్యానర్లతో అలంకరణ కార్యక్రమాలు చేస్తున్నారని ఆహ్వాన సంఘం తరపున మహాసభలకు హాజరయ్యే అతిథులకు,ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఎంపికైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులందరూ మహాసభలకు హాజరవుతున్నారని, ప్రారంభసభలో ఆర్టీసీలోని అన్ని ప్రధాన సంఘాల నుండి నాయకులు పాల్గొంటున్నారన్నారు.ఆర్టీసీ లోని అన్ని ప్రధాన సంఘాల నాయకులు రాకతో ఆర్టీసీలో సంపూర్ణ జేఏసీ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందనే ఆశాభావాన్ని ఆర్టీసీ కార్మికులు ఆశిస్తున్నారని అందువలన ఆర్టీసీ లోని అన్ని కార్మిక సంఘాలు కార్మిక సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఏకతాటిపై నిలిచి ఒకే జేఏసీగా ఏర్పడాలన్న ఆర్టీసీ కార్మికుల ఆకాంక్షలు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభల వేదికగా నెరవేరుతాయని ఆర్టీసీ కార్మిక వర్గం ఆకాంక్షిస్తున్నట్టు లింగమూర్తి పేర్కొన్నారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు శనివారం ఉదయం పతాకావిష్కరణ చేస్తారని,మహాసభలో ప్రారంభోపన్యాసం అఖిలభారత రోడ్ రవాణా కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య చేస్తారని తెలిపారు.ప్రారంభ సభలో వక్తలు గా సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,తమిళనాడు రాష్ట్ర రవాణా రంగం నాయకులు ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జాతీయ కార్యదర్శి అర్ముగనయనార్, వర్కింగ్ ఉమెన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్.వి.రమ,ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. సుందరయ్య,అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొంటున్నారని,సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి ప్రవేశపెడతారని లింగమూర్తి పేర్కొన్నారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ మాట్లాడుతూ మహాసభ జయప్రదం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు మహాసభలలో అనేక కార్మిక సమస్యలపై చర్చలు,తీర్మానాలు ఉంటాయని సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కమిటీ ఉపాధ్యక్షులు వి.సురేష్,ప్రచార కార్యదర్శి తోకల బాబు, ఖమ్మం డిపో కమిటీ నాయకులు వి.సురేష్,ఎం.బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకం

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి



**ఖమ్మం టౌన్,20 జూన్ (కెరటం న్యూస్):** రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి మయూరి సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఎక్స్టెండెడ్ ఎక్స్ క్యూటివ్ సమావేశం సుమారు 300 మంది జిల్లా, అసెంబ్లీ, మండల,కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మన పని మనం చేసుకు పోవాలని పార్టీ తన పని తాను చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిపోతే అయినా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఏ మాత్రం రాజీ పడకుండా అనుకున్న విధముగా అన్ని వాగ్దానాలు అమలు చేసుకుంటూ పోతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అదే పనిగా కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని దాన్ని మనం గ్రామ స్థాయిలో తిప్పి కొట్టాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ...రాబోవు లోకల్ బాడీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీ తో గెలుపొందేలా కృషి చేయాలని అన్నారు. సీనియర్ల సలహాలు సూచనలతో నూతన కార్యవర్గం ముందుకు పోతున్నదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మారుమూల ప్రాంతాల్లో కి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.రాబోవు ఎన్నికల్లో యువజన కాంగ్రెస్



పటిష్ఠంగా ఉన్న దగ్గర యువజన కాంగ్రెస్ కే అత్యధిక సీట్లు వచ్చే విధాంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో కోట్లాడదామని అన్నారు.

జిల్లా ఇంచార్జి దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడానికి యువజన కాంగ్రెస్ ఒక ఫ్లాట్ ఫామ్ వంటిదని అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. యువజన కాంగ్రెస్ లో కొత్త పాత ఏమీ లేదని ఎవరికీ ఏ సాయం కావాలి అన్నా జిల్లా ఇంచార్జీ గా ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.ప్రతి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పని చేసి మీరు చేసిన పని గుర్తు పెట్టుకునేలా చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చేసిన ప్రతి పని దాని ద్వారా రాష్ట్ర నాయకులు తెలిసే విధముగా సర్క్యులేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఖలీల్ పాషా, బెజ్జం గంగాధర్, భానోత్ కొటేష్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్, క్రాంతి,బెల్లంకొండ శరత్,రాధాకృష్ణ, ఉత్తేజ్, భూక్యా భద్రం, కార్తీక్ మరియు అన్ని అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , యువజన కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజానికి యోగా అద్భుత మార్గం -మాజీ ఎంపీ నామ



**హైదరాబాద్ బ్యూరో,20 జూన్ (కెరటం న్యూస్):** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. యోగా మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, శారీరకంగా మరియు మానసికంగా సమతుల్యం సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోజువారీ జీవనశైలిలో యోగాసనాలు, ధ్యానం, శ్వాసాభ్యాసాలను అనుసరించడం ద్వారా ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి లభిస్తుందని వివరించారు. యోగా వ్యక్తిత్వ వికాసానికి, లోతైన ఆలోచనశక్తి పెంపునకు, శాంతి, సౌఖ్యం, ఐక్యతను అందించే శక్తిమంతమైన సాధనమని అభివర్ణించారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాలు యోగా చేయాలని సూచించారు. యువత దీన్ని జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన దినచర్యలో భాగంగా ప్రతి రోజు యోగా చేస్తానని నామ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం పెంచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో యోగా కార్యక్రమాలను ప్రోత్సహించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని నామ ఆకాంక్షించారు.

# బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి డీఎస్ఓ చందన్ కుమార్



**ఏదులాపురం,20 జూన్ (కెరటం న్యూస్):** పెట్రోల్ బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని డిఎస్ఓ చందన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ముద్దులపల్లి గ్రామపంచాయతీ లోని స్తంభద్రి పెట్రోల్ బంక్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన బంకుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తర్వాత వినియోగదారుల అవసరార్థం కోసం వినియోగించే త్రాగునీరు, గాలి మిషన్లను, మరుగుదొడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోల్ బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, అంతేకాకుండా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సమ్మయ్య, డిటి సిఎస్ విజయబాబు, నాగలక్ష్మి, పెట్రోల్ బంక్ యజమాని తదితరులు పాల్గొన్నారు.

# జీతాల కోసం ఆందోళన



**ఖమ్మం టౌన్,20 జూన్ (కెరటం న్యూస్):** గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు చెల్లించకపోవటాన్ని నిరసిస్తూ గత రెండు రోజుల నుండి శాంతియుతంగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు. వారికి రావలసిన జీతాలు ఇవ్వకుండా అధికారులు జిల్లాలో ఉన్న మంత్రులు పట్టించుకోకపోవడం వల్ల రోగులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతుంటే నిమ్మకి నీరే తిన్నట్లు ఎవరించటాన్ని టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జే ఉపేందర్ ఆరోపించారు, గత మూడో రోజుల సందర్భంగా ఈరోజు శుక్రవారం హాస్పటల్ ఆవరణలో నిరసన ర్యాలీ నిర్వహించి హాస్పటల్ నందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జీ రామయ్య ఉపేందర్ మాట్లాడుతూ ఆకలి ఆకలితో అలమటిస్తూ మూడు నెలల నుండి పనిచేస్తున్న కార్మికుల జీతాల గురించి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని వారన్నారు ఒకవైపు ఇళ్ల కిరాయి కట్టలేక పిల్లలకు స్కూలు ఫీజులు కట్టలేక వచ్చే జీతాలు రాకపోవటం వల్ల కార్మికులు అనివార్యం వాళ్ళని విధులు బహిష్కరించారు తప్ప మరొకటి కాదు మంత్రుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదంటే దీనికి పరిష్కారం ఎవరు చూపెడతారని వారు వాపోయారు, కావున జిల్లా కేంద్రంలో ఉన్న మంత్రి గాని ఆర్థిక మంత్రిగాని రెవెన్యూ మంత్రి గారు ఉండి కూడా నిత్యం ఆసుపత్రిలో కార్మికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడం ఏమిటని వారి ప్రశ్నించారు, కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకొని కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేనియెల్ల జరిగే ఆందోళనకు అధికారులే బాధ్యత వహిస్తారని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమాలు రమణ అంబేద్కర్ విజయమ్మ జగదీష్ సమత అశోకు శ్రీను వెంకటరమణ వెంకటేశ్వర్లు తదితరులు నాయకత్వం వహించారు.

# సాయిరామ్ హాస్పిటల్స్ లో వరల్డ్ కిడ్నీ క్యాన్సర్ డే

## ఖమ్మంలో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్

## ఈఎంఐ ఫెసిలిటీ & పీవర్ క్లినిక్ ప్రారంభించిన సాయిరామ్ హాస్పిటల్స్

## ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జి జి హెచ్ సూపరింటెండెంటు



**ఖమ్మం టౌన్,20 జూన్ (కెరటం న్యూస్):** ప్రపంచ కిడ్నీ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సాయిరామ్ హాస్పిటల్స్ ప్రాంగణంలో కిడ్నీ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . కిడ్నీ క్యాన్సర్ గురించి ప్రజలలో అవగాహన కల్పించడం , ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం , రోగులు , వారి కుటుంబాలకు నిపుణుల సంప్రదింపుల ద్వారా మద్దతు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . డాక్టర్ సునీల్ కుమార్ జంగాలా ఆధ్వర్యంలో సాయిరామ్ హాస్పిటల్ వైద్య నిపుణులు, కిడ్నీ క్యాన్సర్ లక్షణాలు , ప్రమాద కారకాలు , నివారణ , చికిత్స గురించి సమాచారాన్ని అందించారు . ఖమ్మం జి జి హెచ్, ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ "గత కాలంలో అంటువ్యాధులు చాలా ఎక్కువగా ఉండేవి , ఇప్పుడు అవి తగ్గుముఖం పట్టి , కాన్సర్ సంబంధిత వ్యాధులు ఎక్కువయ్యాయి , కాన్సర్ మహమ్మారిలా మారి ప్రాణాంతకం కాకముందే గుర్తించి చికిత్స పొందడం ఉత్తమం" అని అన్నారు . ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీల్ కుమార్ జంగాల ఎం.డి తో పాటు డాక్టర్ స్వాతి జంగాల చైర్మన్ , శ్రీధర్ జంగాల – డైరెక్టర్ , డాక్టర్ వెంకటేష్ సి.ఈ.ఓ , డాక్టర్ విజేష్ వర్మ నెఫ్రోలోజిస్ట్ , డాక్టర్ వెంకటేష్ పున్న సర్జికల్ ఆంకాలజిస, డాక్టర్ త్రిశూల్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు . కార్యక్రమం లో భాగంగా ఖమ్మం లో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ను ప్రారంభించారు . ఎవరికైతే కాన్సర్ నిర్ధారణ పై సందేహాలు ఉంటె ఫ్రీ గా సాయి రామ్ హాస్పిటల్స్ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ని సందర్శించొచ్చు . వీటితో పాటు చికిత్స ఖర్చులను సులభమైన వాయిదాలలో చెల్లించే సౌకర్యం (ఈఎంఐ) అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక రాబోయే వర్షాకాలంలో జ్వరాలు , ఇన్ఫెక్షన్ల నివారణ కోసం ప్రత్యేక ఫీవర్ క్లీనిక్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.



# ఖమ్మం టు బోనకల్ రహదారిపై ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి

## గాంధీనగర్ కాలనీ వద్ద ఆటోను ఢీ కొట్టిన లారీ- వ్యక్తికి తీవ్ర గాయాలు



**చింతకాని,20 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం నుంచి బోనకల్ వెళ్లే ప్రధాన రహదారిలో, గాంధీనగర్ కాలనీ సమీపంలో లారీ ఢీకొనడం వల్ల ఓ ఆటో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఇదే మార్గంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుతున్నాయి. పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న రైల్వే గోదాముల్లో జరిగే లోడింగ్, అన్‌లోడింగ్ కార్యక్రమాల వల్ల భారీ లారీలు ఎప్పటికప్పుడు ఈ మార్గంలో తిరుగుతూ ట్రాఫిక్ రద్దీకి, ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అంతేకాక, ఈ మార్గం ప్రస్తుతం కేవలం రెండు లైన్లుగా ఉండటంతో, వాహనాల రాకపోకల సమయంలో సమన్వయం లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఖమ్మం నుంచి కనీసం పందిళ్ళపల్లి వరకు ఈ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించడం అత్యవసరంగా మారింది. ప్రజల ప్రాణ భద్రత, రవాణా సౌలభ్యం దృష్టిలో పెట్టుకుని, జిల్లాకు సంబంధించిన మంత్రులు మరియు ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకొని ఇట్టి రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుకు మార్చాలని మనవి చేస్తున్నారు.

# పార్లమెంటరీ స్థాయీ సమావేశానికి ఎంపీ వద్దిరాజు హాజరు



**న్యూ ఢిల్లీ బ్యూరో,20 జూన్ (కెరటం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరయ్యారు.స్థాయీ సంఘం నాలుగు రోజుల అధ్యయన యాత్ర కర్ణాటకలోని మంగళూరులో శుక్రవారం ప్రారంభమైంది,ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షత వహించారు.పెట్రోలియం, సహజ వాయువు ఉత్పత్తులు,వాటి ధరలు, వినియోగదారులకు అందుతున్న సేవలు,వాటి డిమాండ్,మరింత మెరుగైన,సత్వర సేవలు అందించేందుకు తీసుకుంటున్న, చేపట్టవలసిన చర్యలు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## మండల విద్యాశాఖాధికారి బి. రాములు



**ఖమ్మం ఎడ్యుకేషన్,20 జూన్ (కెరటం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య పొందాలని మండల విద్యాశాఖాధికారి రాములు విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు స్థానిక వేపకుంట్ల ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత నోటు పుస్తకాలతో పాటు మాజీ సర్పంచ్ రమేష్ దాతృత్వంతో సమకూర్చిన సామాగ్రిని విద్యార్థులకు అందజేస్తూ ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, వర్క్ బుక్కులు అందిస్తుందని, నాణ్యమైన వేడివేడి మధ్యాహ్న భోజనాన్ని, రాగిజావను ,వారానికి మూడు కోడిగుడ్లను అందిస్తుందని సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, పిల్లలకు ఆటపాటలతో మానసిక ఉత్తేజాన్ని కలిగించే విధంగా ఒత్తిడి లేని విద్యాబోధన ఉంటుందని పిల్లలందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని సూచించారు. ప్రైవేటు బడులకు పంపి తల్లిదండ్రులు ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ వేపకుంట్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి పది తరగతులు ఉన్నాయని, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉందని పిల్లలను పంపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన చదువులు ప్రభుత్వ బడిలో లభిస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారుపల్లి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అబ్దుల్ జబ్బార్ , శ్రీకాంత్, ఎఎపిసి చైర్మన్ చెన్న. రేణుక,సర్వీస్ పర్సన్ అలివేలు, మధ్యాహ్న భోజన వర్కర్లు మణెమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ అభివృద్ధి సంస్థ కమిషనర్ ఎన్.క్షితిజ కు కలిసి వినతి

**ఖమ్మం టౌన్,20 జూన్ (కెరటం న్యూస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ గౌరవనీయులు ఎన్. క్షితిజ మేడం ని కలిసి సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికై . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాల రిపేర్ తెలంగాణ ఖమ్మం జిల్లా మరమ్మతులు అభివృద్ధి చేయాలని న్యూ అంబేద్కర్ భవనం ఖమ్మం జిల్లా లో ఏర్పాటు చేయాలని సమస్యలు తెలియజేసినారు. , విద్యార్థులకు వసతి గృహాలలో వెంటనే అప్లికేషన్లు తీసుకొని అప్లోడ్ చేసి వసతి గృహాల్లో జాయిన్ చేసుకోవాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గవర్నమెంట్ గురుకుల కాలేజీలలో స్కూల్లలో సీట్లు ఇవ్వాలని తక్షణమే విద్యార్థులకు ఉపయోగపడేలా ఉండాలని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ క్షితిజ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది. దామాల సత్యం.కొప్పుల రామారావు, రఘు. రవి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ కలిశారు.



# కొత్తగూడెం లో పాసుపోర్టు సేవా కేంద్రం ఏర్పాటుకు కృషి చేయాలి

## పాల్వంచలో కరకవాగు వద్ద రైల్వేస్టేషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

## పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు



**కొత్తగూడెం,,20 జూన్ (కెరటం న్యూస్):** చుంచుపల్లి మండల పర్యటనలో వున్న పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కొత్తగూడెంలో పాసుపోర్టు సేవాకేంద్రం, పాల్వంచ కరకవాగు వద్ద రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయడం ద్వార ఒడిషా లోని మల్కానగిరికి కనెక్టివిటీ ఏర్పడి పాల్వంచ త్వరితగతిన అభివృద్ధి చెందుంతుందని,, అదే విధంగా జిల్లా కేంద్రంలో పాసుపోర్టు సేవా కేంద్రం ఏర్పాటు చేయడం ద్వార ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆ దిశగా పార్లమెంట్ సభ్యులు కృషి చేయాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఎంపి సానుకూలంగా స్పందించారు.

# ఉల్లాసంగా భద్రాచలంలో ఒలంపిక్ డే రన్

## పాల్గొన్న ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు




**కొత్తగూడెం,20 జూన్ (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా 18 తారీకు పాల్వంచలో మొదలైన ఒలంపిక్ రన్ నిన్న దమ్మపేట చేరుకుని ఈరోజు ఉదయం 6:30 కి భద్రాచలం లో ఒలంపిక్ క్రీడా జ్యోతిని క్రీడాకారులు ఎమ్మెల్యే తెల్లం.వెంకటరావుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం. వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలంలో ఒక 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ కోసం ఐదు ఎకరాలు స్థలం సేకరించాలని త్వరలో ఆ ట్రాక్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో తెస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పిఓ బి రాహుల్ ఐఏఎస్, భద్రాచలం ఏఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ ఐపీఎస్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి యుగంధర్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ చిఎఫ్ ప్యాట్రన్ నాగా సీతారాములు మాట్లాడుతూ భద్రాచలం పరిసర ప్రాంతంలో గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రానిస్తున్నారని వారికి సహకారం ఇవ్వటం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తారన్నారు. యువత గంజాయి లాంటి చెడు వ్యసనానికి పోకుండా క్రీడల వైపు మళ్లాలని భద్రాచలంని గంజాయి రహిత పట్టణంగా మార్చాలని యువతని కోరారు. జిల్లా క్రీడాకారులకు మంచి క్రీడా సదుపాయాలు కలగజేస్తే అంతర్జాతీయ క్రీడాకారులు తయారవుతారని భద్రచలంలో స్టేడియం నిర్మాణం వలన క్రీడాకారులు తోపాటు మార్నింగ్ నడక చేసెవారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. అనంతరము అంబేద్కర్ సెంటర్ నుంచి ఈ ఒలంపిక్ డే రన్ సుమారు 200 మంది స్థానిక క్రీడాకారులు చాలా ఉత్సంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమము లో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ కే .మహిధర్ , వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ పి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

కెరటం న్యూస్
శనివారం21 జూన్ 2025

# మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా తొగరు భాస్కర్

## హైదరాబాద్ లో నియామక పత్రం అందుకున్న భాస్కర్
## భాస్కర్ కు పలువురి అభినందనలు



**ఖమ్మం టౌన్,20 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం నగరానికి చెందిన తొగరు భాస్కర్ కు మాల మహానాడు రాష్ట్ర కమిటీలో కీలకమైన పదవి వరించింది. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గా ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీ ఈ మేరకు శుక్రవారం నియామక పత్రం అందజేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత 30 సంవత్సరాలుగా మాల మహానాడు ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థాపకులు పివి రావు ఆధ్వర్యంలో మాల మహానాడు సంఘానికి ఇప్పటివరకు పని చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటూ వివిధ రాజకీయ పార్టీలలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు పొందినటువంటి వ్యక్తి 46 డివిజన్లో రెండుసార్లు ఒక పార్టీకి చెందిన వ్యక్తులను కార్పోరేటర్లుగా గెలిపించుటలో కీలక పాత్ర వహించినటువంటి వ్యక్తి రాజకీయాల్లో చురుకైన పాత్ర వహిస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ అలాగే కుల సంఘం పనిచేస్తూ ఖమ్మం నగరంలో జిల్లాలో మంచి వ్యక్తిగా పేరుపొందిన అటువంటి సందర్భాలను చూసి ఖమ్మం పట్టణ 46వ డివిజన్ చెందిన తొగర భాస్కర్ ను రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు తాళ్ల పల్లి రవికి అయన కృతజ్ఞతలు తెలిపారు. నియమక పత్రం అందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కో ర్లపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పెనా నగేష్ తొగర రమేష్ గండమల్ల సంగయ్య పాషా తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల క్లెయిమ్

**● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ● టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత భద్రత ● సతీష్ జక్కుల,టాటా ఏ ఐ ఏ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్**




**కొత్తగూడెం,,20 జూన్ (కెరటం న్యూస్):** పోలీస్ కానిస్టేబుల్ తన్నీరు అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ పాల్వంచ డిఎస్పి ఆఫీస్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించేవారు. అయితే ముందుగా తీసుకున్న టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ సెప్టెంబర్ 2022న టాటా ఏ ఐ ఏ ద్వారా వార్షిక ప్రీమియంగా రూ.28,761 చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. 13 డిసెంబర్ 2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గుడెం గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన నామినీగా ఉన్న తన్నీరు నాగలక్ష్మి జనవరి 8న క్లెయిమ్ ప్రక్రియ కొత్తగూడెం బ్రాంచ్ నందు ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మార్చి 28, 2025న క్లెయిమ్ మొత్తం రూ.1,00,00,000 (ఒక కోటి)వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు సంవత్సరాలలోనే అనుకోని రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి తన్నీరు నాగలక్ష్మి అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ.. ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి కుటుంబ నేత జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి. ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడేళ్లలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్ రాహుల్ వెంకటేష్,లీడర్స్ తానికొండ నాగేంద్ర రెడ్డి, కొచ్చెర్ల కమలరాణి, భూక్యా తారాప్రసాద్, దేవునూరి శివప్రసాద్,కొర్ర రాములు,ఆనంద్ వర్ధన్,అనిల్ శివలీల,జాడి సుమన్, నాగలక్ష్మి, పావని, మహేష్ పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# పేదల కలల సాకారం వైపు ఇందిరమ్మ ప్రభుత్వం పయనం

**వెంగళరావు సాగర్ పునరుద్ధరణకు రూ.33 కోట్లు**
**వెంగళరావు సాగర్ ప్రాజెక్టు గిరిజనులకు జీవనాధారం**
**గత ప్రభుత్వ పాలకులు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణను విస్మరించారు**
**రైతుల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది**
**అశ్వరావుపేట నియోజకవర్గం పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**కొత్తగూడెం,20 జూన్ (కెరటం న్యూస్):** పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అశ్వరావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మరియు ములకలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో 130 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నునావత్ పార్వతి %ఎ/శీ% నాగేశ్వరరావు ఇందిరమ్మ,ఇంటి పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అట్ల లక్ష్మి భర్త మోహన్ రావు ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ నిర్వహించారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పుష్పలత ఇందిరమ్మ ఇంటి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ పర్యటనలో భాగంగా మొత్తం ఐదు హై లెవెల్ బ్రిడ్జి పనులు చంద్రుగొండ మండలం సీతాయి గూడెం 2/కి. మీ వద్ద 3.20 కోట్లు, అన్నపురెడ్డిపల్లి మండలం కంపగూడెం గ్రామం 1/0 కి. మీ వద్ద 3.25 కోట్లు, ములకలపల్లి మండలం చింతలపాడు 3/4 కి. మి వద్ద 2.10 కోట్లు మరియు ములకలపల్లి మండలం పాతూరు గ్రామం 0/400 కి. మి వద్ద 1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసేందుకు గాను మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా అశ్వరావుపేట నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఈ గిరిజన ప్రాంతానికి 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. తిప్పనపల్లి గ్రామంలో 130 ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో 75 పైగా ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని, మిగిలిన ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టాలని లబ్ధిదారులను మంత్రి కోరారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసిందన్నారు. రైతు భరోసా పథకం కింద ఇటీవల తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు మంత్రి చెప్పారు. పేదల సంక్షేమానికై ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వేస్తుందని అన్నారు.

చంద్రుగొండ మండలంలోని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణకు 33 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టు మరమ్మత్తులు, సర్కులర్ బీచ్ నిర్మాణం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2019 వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న ఈ ప్రాజెక్టు సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు జీవనాధారం అని అన్నారు. గత ప్రభుత్వానికి ఈ గిరిజన ప్రాంతం ఇందులోని పంట పొలాలు కనిపించలేదని, పెద్ద పెద్ద ప్రాజెక్టులు వైపే చూసింది కానీ, కనీసం ఆలోచన లేకుండా వెంగళరావు ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కృషితో ఈ ప్రాజెక్టుకు జీవం పోసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రాజెక్టులకు గౌరవం ఇవ్వని వారి పాలనతో పోలిస్తే ప్రజల ఆశయాలకు అనుగుణంగా వారి ఆశయాలను



నెరవేర్చే విధంగా ఈ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మంత్రి చెప్పారు.

ఈ పర్యటనలో హౌసింగ్ పిడి శంకర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు మరియు జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# నూకల రంగారావుకు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు



**కొత్తగూడెం,20 జూన్ (కెరటం న్యూస్):** భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య కృషితో సిఎస్ఆర్ నిధులనుండి దివ్యాంగులకు కేటాయింపబడిన 70 స్కూటీలలో 3 స్కూటీలు పాల్వంచ పట్టణానికి చెందిన దివ్యాంగ లబ్ధిదారులు అందుకున్నారు. వారికి స్కూటీలు రావడానికి సహకరించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావును మర్యాదపూర్వకంగా పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమ బాధలను గుర్తించి పెద్ద మనసుతో స్కూటీలు ఇప్పించిన రంగారావుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాని, సిఎస్ఆర్ నిధుల నుండి స్కూటీలు అందజేసిన పొదెం వీరయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్, జల్లారపు నాగేశ్వర రావు, సాంబయ్య, లింగ్యా నాయక్, వేమా రాంబాబు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా,రూరల్ కాంగ్రెస్ నాయకులు సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి

**కొత్తగూడెం,20 జూన్ (కెరటం న్యూస్):** చుంచుపల్లి మండలంలోని నందాతండా, ధన్ బాద్, గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి పాల్గొన్నారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పెదబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశంలో ఎంపి కాంగ్రెస్ పథకాలను వివరించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి ఇంకా ముందుకు తీసుకుపోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా మేనిఫెస్టోను రూపొందించడమే కాక వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నామన్నారు. వివిధ వర్గాలను, సంఘాలను, సంస్థలను వ్యక్తులను సంప్రదించి, వారి సమస్యలను విశ్లేషించి ఓ తేజోవంతమైన, సమగ్ర సుస్థిర తెలంగాణాను అభివృద్ధి పరచే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని ప్రతీ హామీని తప్పకుండా అమలుచేసి తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో ముందుకు నడిపిస్తామని యావత్తు తెలంగాణ సమాజానికి హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకుడు జేవిఎస్ చౌదరి, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఆర్టీఏ బోర్డు సభ్యులు బాదర్ల జోషి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, ఎస్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, రావి రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



